అంబేడ్కర్ మార్గంలో అందరూ నడవాలి



కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పణ కార్యక్రమం

కీసర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని యాద్గార్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చీర యాదగిరి అన్నారు. కీసర మండల అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహించిన 'వారంవారం అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల'సమర్పణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధానకార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి, భోగారం ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నేతలు బోడ జంగన్న, మొర్గ రవీందర్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజలింగం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత వీబీఐటీ జట్టు



షీల్డ్ అందుకుంటున్న వీబీఐటీ వాలీబాల్ పురుషుల జట్టు క్రీడాకారులు

ఘట్‌కేసర్: కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల వాలీబాల్ టోర్నీలో అవుషాపూర్ విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్(వీబీఐటీ) కళాశాల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ముఖ్యఅతిథిగా వికలాంగుల ఇండియన్ క్రికెట్ టీమ్ కెప్టెన్ మహేశ్‌నాయక్, ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్ హాజరై క్రీడాకారులకు షీల్డ్‌తోపాటు మెమోంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వీబీఐటీ పీడీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వీబీఐటీ పురుషుల వాలీబాల్ జట్టు క్రీడాకారులు పాల్గొన్నారు.

'పట్నం'కే మల్కాజిగిరి పట్టం ఖాయం



మేడ్చల్- సునీతామహేందర్‌రెడ్డిని కలిసిన నక్కా ప్రభాకర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్ తదితరులు

కీసర: మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ నేత ప్రసాద్‌గౌడ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నక్కా ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి ఆయన సునీతా మహేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా ఓట్లు వేసి గెలిపించేవిధంగా నాయకులు కృషి చేయాలన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ విజయం ఖాయం

రామంతాపూర్ : మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల్ కార్పొరేటర్ రజితారెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు రానున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించుకున్నారు. అనంతరం పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని అందుకోసం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రజా దర్బార్‌తో సమస్యల పరిష్కారం

రామంతాపూర్ : ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి నివాసంలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని పలు డివిజన్‌లో నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ కాలనీలో బస్తీల్లో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దర్బార్‌లో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ధోబీఘాట్‌ను బస్తీ పార్కుగా మార్చే ప్రయత్నం

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ ధోబీ ఘాట్‌లో కాసర్ల నాగరాజు అధ్యక్షతన రజక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రజక సంఘం రాష్ట్ర నాయకులు, జ్యోతినగర్ రజక సంఘం నాయకులు, మల్కాజిగిరి నియోజకవర్గం బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు హాజరయ్యారు. నూతనంగా ప్రతిష్ఠించిన చాకలి ఐలమ్మ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా రజక సంఘం ఆధ్వర్యంలో ధోబీఘాట్‌ను కాపాడుకుంటూ కులవృత్తిని జీవనాధారంగా చేసుకుంటున్నారన్నారు. కొందరు ఈ ధోబీఘాట్‌ను బస్తీ పార్కుగా మార్చే ప్రయత్నం చేయడానికి ప్రయత్నించారన్నారు. కొందరు వ్యక్తులు ఐలమ్మ విగ్రహాన్ని తొలగించి మాయం చేశారని, వారిని ఇప్పటివరకు అదుపులోకి తీసుకోలేదన్నారు. దొంగిలించిన చాకలి ఐలమ్మ విగ్రహం దొరికే పరిస్థితి లేదని భావించి అదే స్థానంలో మరొక విగ్రహాన్ని ప్రతిష్ఠించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం నాయకులు చీమకూరి శంకర్, కొనే సంపత్ పాల్గొన్నారు.

పార్కులో ప్రచారం

మేడిపల్లి: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి శాంతివనం పార్కులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ బీఆర్ఎస్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్‌ను కోరారు.

సోషల్ మీడియాలో ఎన్నికల హోరు

- పార్టీల కార్యకర్తలు, అభిమానుల అత్యుత్సాహం
- సానుకూల వాతావరణం సృష్టించేందుకు యత్నాలు



మేడ్చల్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటరీ స్థానానికి ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమ పార్టీల అభ్యర్థులను ప్రకటించడంతో వారికి మద్దతుగా అనుచరులు, కార్యకర్తలు, నాయకులు సోషల్ మీడియాలో అడ్డూఅదుపు లేకుండా ప్రచారాలు చేస్తున్నారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా ప్రచారం చేసుకోవాలనే నిబంధనలు ఉన్నా ఇష్టారాజ్యంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌ల జోరు కనబడుతోంది. ఆయా పార్టీల అభిమానులు అత్యుత్సాహం చూపుతున్నారు.

ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసి...

రాజకీయ నాయకులు వాట్సాప్, ఫేస్‌బుక్‌లను ఎక్కువగా ప్రచారాలకు వాడుకుంటున్నారు. యూ ట్యూబ్‌కు కొంతవరకు నియంత్రణ ఉండటంతో అందులో ఈ ఎన్నికల ప్రచారాల గోల పెద్దగా లేదు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ పరిధిలో ఉండే ఓటర్ల ఫోన్ నంబర్లు సేకరించి గ్రూపులుగా తయారు చేస్తున్నారు. 'మా ఊరు', 'మన వార్డు', 'మన కాంగ్రెస్', 'మన బీజేపీ', 'మన బీఆర్ఎస్', 'జంగయ్య సైన్యం', 'మల్లారెడ్డి సైన్యం', మున్సిపాలిటీ, మండలం, నియోజకవర్గం ఇలా వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటిల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఓ ప్రముఖ సంస్థ నిర్వహించిన సర్వేలో తమ అభ్యర్థికి 70 శాతం మంది ఓటర్లు మొగ్గు చూపారని, గెలుపు మాదే అంటూ ఊదరగొడుతున్నారు.

ప్రత్యేకంగా...

సోషల్ మీడియా ప్రభావం సమాజంపై ఎక్కువగా ఉండటంతో ప్రచారంలో నాయకులు దానిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. వీటి కోసం స్థానికంగా ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఫొటోలతో గ్రూపులలో ప్రచారాలు చేయడం, వాట్సాప్‌లలో పెట్టడం, స్టేటస్ పెట్టుకోవాలని మిత్రులకు సూచించడం వంటి సందేశాలు రోజూ ఎన్నో కనిపిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా నెలన్నర రోజుల సమయం ఉన్నా అప్పుడే సోషల్ మీడియాలో ప్రచారం జోరందుకుంది.

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం



కేపీఆర్‌ఐటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ముఖ్యఅతిథులు దివ్య, మహేశ్‌నాయక్

ఘట్‌కేసర్: చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కేపీఆర్‌ఐటీ డైరెక్టర్ కొమ్మూరి దివ్య అన్నారు. ఘనాపూర్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(కేపీఆర్‌ఐటీ)లో ఆదివారం ముగిసిన నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ ఫెస్ట్ కురుక్షేత్ర-24కు బీడీసీఏ కెప్టెన్ మహేశ్ నాయక్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. స్పోర్ట్స్ ఫెస్ట్‌లో రాష్ట్రం నుంచి పలు కళాశాల జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో కేపీఆర్‌ఐఎం ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వర్, కేపీఆర్‌ఐటీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, క్రీడల కోఆర్డినేటర్ మదన్‌మోహన్, ఫిజికల్ డైరెక్టర్ రంజిత్‌గౌడ్, లివిజారాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత కీర్తనలు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వాగ్దేవి సంగీతా విద్యాలయం గురువు తాడేపల్లి సుబ్బలక్ష్మీ ఆధ్వర్యంలో ఆదివారం సద్గురు త్యాగరాజ ఆరాధనయోత్సవం నిర్వహించారు. త్యాగరాజ పంచరత్న కృతులు, కీర్తనలను నలభై మంది సంగీత కళాకారులు ఆలపించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, దాక్షాయణి, సుమ, శ్రావ్య, ఆశ్రిత, సమీరా, దత్తా త్రేయులు, నాగేశ్వర్‌రావు,శ్రీరామ్, సుబ్బరావు ఆలపించారు.

సత్యదేవుని ఆరాధిస్తే శుభాలు

రామంతాపూర్ : శ్రీ రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామి వారి ఎదుర్కోళ్ళు ప్రత్యేక పూజలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావుతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ప్రభాకర్ మాట్లాడుతూ మహా మహిన్వితుడైన సత్యనారాయణ స్వామిని ఆరాధించి ఆయన వ్రతం నిర్వహిస్తే సకల శుభాలు జరుగుతాయన్నారు.

దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తాం

బోడుప్పల్: దశల వారీగా 4వ డివిజన్ పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ అన్నారు. అనఘాపురి కాలనీలో ఇటీవల రూ 10 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనఘాపురి కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జయపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సదాశివ, అబ్బసాయిలు, రవిచంద్ర, బాలరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ద్వారకామయి భజన మండలి ఆధ్వర్యంలో అన్నదానం

అల్వాల్: వినాయక్‌నగర్ ద్వారకమయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం షిరిడీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి వ్యవస్థాపకురాలు షీలా శంకర్ జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్యాంసుందర్, రాధాకృష్ణ, బాలరాజు, సత్యనారాయణ, రాజు, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేద్దాం

బోడుప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేద్దామని ఆయన సతీమణి జమున పిలుపునిచ్చారు. బోడుప్పల్‌లో ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజం వారు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్రం రెడ్డి, బోడుప్పల్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట వేసిందన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, సీనియర్ నాయకులు సదానంద్, కాయిత రాజుయాదవ్, వినయ్‌కుమార్, కిరణ్, శ్రవణ్, అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కరాటే విద్యార్థులకు బెల్ట్‌లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: విద్యార్థులకు ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యానికి కరాటే ఎంతగానో ఉప యోగం పడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్‌లో భవానీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే పోటీ విజేతలకు కరాటే బెల్టుల ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనా కరాటే నేర్చుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే నేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటార న్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం



వజ్రేష్‌యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్: మల్లయ్యనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. మల్లయ్యనగర్ కాలనీవాసులు ఆదివారం వజ్రేష్ యాదవ్‌ను కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల నుంచి కమ్యూనిటీ హాల్‌కు కేటాయిస్తామన్నారు. వజ్రేష్‌యాదవ్‌ను కలిసిన వారిలో 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్, మల్లయ్యనగర్ కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, కార్యదర్శి రామాంజనేయులు, సలహాదారులు నాగభూషణం, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఆసుపత్రులు సేవాదృక్పథంతో వైద్యం అందించాలి



మేడిపల్లి: ఆసుపత్రులు సేవా దృక్పథంతో రోగులకు వైద్యం అందించాలని బీఆర్ఎస్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 3వ డివిజన్ సత్యనారాయణపురం కాలనీలో ఆదివారం నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. సేవా దృక్పథంతో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించడం గొప్పవిషయమన్నారు.

దేశ మనుగడకు సైనిక్ స్కూల్స్ దోహదం

టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్



మాట్లాడుతున్న డాక్టర్ రియాజ్



విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డాక్టర్ రియాజ్ తదితరులు

కీసర: దేశ మనగడకు సైనిక్ స్కూల్, ఆర్ఎం స్కూల్స్ ఎంతగానో దోహదపడతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్ అన్నారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో గల కాంత్రికీస్ కోచింగ్ సెంటర్, క్రాంతి కీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇటీవల ప్రకటించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ఆరో తరగతి ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన క్రాంతికీస్ కోచింగ్ స్కూల్ విద్యార్థుల అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన విద్యార్థులను, స్కూల్ నిర్వాహకులను అభినందించారు. డీఆర్‌డీఏ అధికారి పద్మజారాణి, ఎన్సీఈఆర్టీ మెంబర్ సీహెచ్ ఉమా మాట్లాడుతూ క్రాంతి కీస్ స్కూల్‌లో చదివిన 80 శాతం విద్యార్థులు మంచి స్కిల్స్ నేర్చుకొని ప్రతి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో క్రాంతికీస్ స్కూల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, సెక్రటరీ లావణ్య, ప్రిన్సిపాల్ కళ్యాణి, గ్రేటర్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేష్, శిక్షణ సిబ్బంది, ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కబేళాలకు తరలిస్తున్న 16 ఆవుల పట్టివేత



వాహనంలో తరలిస్తున్న ఆవులు, ఎద్దులు

ఘట్‌కేసర్: కబేళాలకు ఆవులను తరలిస్తున్న వాహనాన్ని గోరక్షదళ్ సభ్యులు అడ్డుకొని ఆదివారం ఉదయం ఘట్‌కేసర్ పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టాటా బొలేరో వాహనంలో 16 ఆవులు, 7 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా యంనంపేట్ చౌరస్తా వద్ద గోరక్ష దళ్ సభ్యులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వాహనంలో ఉన్న హేమంత్, కార్తీక్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, తుని నుంచి నగరంలోని బహదూర్‌పుర కబేళాలకు తరలిస్తున్నట్లు తేలింది. దీంతో ఆవులను, ఎద్దులను పోలీసులు స్వాధీనం చేసుకొని జియాగూడలోని గోశాలకు తరలించారు. మూగజీవాలను తరలిస్తున్నవారిపై కఠినచర్యలు తీసుకోవాలని గోరక్ష దళ్ సభ్యులు శ్రీధర్, పవన్‌కుమార్, కాలుసింగ్, సునీల్ నాయక్, అనిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గోరక్షదళ్ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఓటు హక్కుతో సామాన్యుడే రాజు



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న శ్రీనివాస్, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్ల దేశంలో అంటరాని కులాలు లేకుండా పోయాయని ఘట్‌కేసర్ ఎస్సీఆర్ సీనియర్ ఇంజినీర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూలమాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకు ఓటు హక్కు కల్పించి రాజును చేశాడని, అందరితో సమానంగా తిరుగుతున్నామని, మాట్లాడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో దదాసు, రాందాసు, శ్రీనివాస్, అశోక్, నారాయణ, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, మహేశ్, బాబు, సత్యం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో మట్టల ఆదివార దినోత్సవం



జవహర్‌నగర్‌లో మట్టలతో కాలనీలో తిరుగుతున్న దృశ్యం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ అరుంధతినగర్‌లో జీసస్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కొయ్యే ప్రభుదాస్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, యేసు క్రీస్తు దయతో మనుషులంతా సుఖసంతోషాలతో విలసిల్లాలన్నారు. అనంతరం క్రిష్టియన్ సోదరీసోదరులు మట్టలను పట్టుకుని కాలనీల్లో ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బర్నబాస్, రాజేష్, ప్రభుదాస్, నవీన్, ఝాన్సీ, రాజశేఖర్, సత్యం, రాజేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మట్టల ఆదివారం' వేడుక

పోచారం: క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. సువార్తను చాటిస్తూ, పలు స్వస్థత కార్యాలను చేసిన యేసు విజయోత్సాహంతో యెరూషలేములో గాడిద పిల్లనెక్కి వీధులలో తిరుగుతున్నప్పుడు అక్కడ ప్రజలు కొందరు ఖర్జూరపు మట్టలను, బట్టలను నేల మీద పరిచారు. దీనినే క్రైస్తవులు మట్టల ఆదివారంగా ఈస్టర్ ముందటి ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీలోని పలు చర్చిల్లో ప్రత్యేక సందేశాత్మక కార్యక్రమాలను నిర్వహించారు.

సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు

అనురాగ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల

ఘట్‌కేసర్: ఓటమిని చూసి భయపడొద్దని, గెలుపు దారిలో అనేక అడ్డంకులు ఉంటాయని, సంకల్పంతో అధిగమించాలని అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ) రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రభవ మేనేజ్‌మెంట్ గేమ్స్ కార్యక్రమానికి డీన్ ముత్తారెడ్డితో కలిసి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు బిజినెస్ క్విజ్, షార్ట్ ఫిల్మ్, అడ్వెంచర్ అంశంలో పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు విష్ణువందన, రాంబాబు, మాధవి, బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.





అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన